క్లుప్తంగా

ఎమ్మెల్యేను కలిసిన 'మంచాలు' ట్రస్ట్ ప్రతినిధులు



సుభాష్‌నగర్: నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేగా ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేసి, మొదటిసారిగా శనివారం నగరానికి విచ్చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేను మంచాల శంకరయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంచాల జ్ఞానేందర్, సభ్యుడు ఎల్లంకి సుదర్శన్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు.

తెయూ లైబ్రరీకి 'అంబేడ్కర్ పుస్తకాలు' అందజేత



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ సెంట్రల్ లైబ్రరీకి డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ జీవిత చరిత్ర గ్రంథాలను హిందీ విభాగం పీహెచ్‌డీ స్కాలర్ ప్రకాష్ అందజేశారు. ఈసందర్భంగా తెయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి మాట్లాడుతూ.. వర్సిటీ సెంటర్ లైబ్రరీకి అత్యంత విలువైన అంబేడ్కర్ చరిత్ర గ్రంథాలు అందించడం అభినందనీయమన్నారు. హిందీ విభాగం అధ్యక్షుడు ఎండీ జమీల్, పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ అరుణ, ఆడిట్ సెల్ డైరెక్టర్ ఘంటా చంద్రశేఖర్, అడిషనల్ కంట్రోలర్ సాయిలు, స్కాలర్ ప్రకాష్ పాల్గొన్నారు.

'బార్' కార్యాలయం ప్రారంభం


ఖలీల్‌వాడి: నగరంలోని జిల్లాకోర్టు ప్రాంగణంలో నిజామాబాద్ బార్ అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ అండ్ సేషన్స్ జడ్జి సునీత కుంచాల శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కార్యాలయాన్ని ఆధునికీకరించుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. అదనపు జిల్లా జడ్జి ఆశాలత, సీనియర్ సివిల్ జడ్జిలు శ్రీకాంత్‌బాబు, పద్మావతి, బార్ అధ్యక్షుడు దేవదాసు, ఉపాధ్యక్షుడు ఆశ నారాయణ, ప్రధాన కార్యదర్శి భాగీ చరణ్, సంయుక్త కార్యదర్శి సురేష్, కోశాధికారి బిట్ల రవి, లైబ్రరీ కార్యదర్శి బాలరాజు నాయక్, ప్రభుత్వ న్యాయవాదులు శ్రీహరి ఆచార్య, యెండల ప్రదీప్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ రవిరాజ్, బంటు వసంత్ పాల్గొన్నారు.

మూఢనమ్మకాలను విశ్వసించొద్దు



మోపాల్(నిజామాబాద్‌రూరల్):ఆధునిక సమాజంలో విద్యార్థులు మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని, ఈవిషయంలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించే బాధ్యతను తీసుకోవాలని ఐసీపీఎస్ జిల్లా అధికారి చైతన్యకుమార్ సూచించారు. నగరశివారులోని బోర్గాం(పి) జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఆయన బాలల హక్కులపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా చైతన్యకుమార్ మాట్లాడుతూ..బాల్యవివాహాలు నిరోధించేందుకు తోడ్పాటునందించాలన్నారు. బాలికలను లైంగిక వేధింపులకు గురిచేయడం నేరమని, ఫోక్సో చట్టం కింద కేసులు నమోదవుతాయని పేర్కొన్నారు. బాల, బాలికలు తమ హక్కులపై అవగాహన పెంచుకోవాలన్నారు.హెచ్ఎం శంకర్, సబ్‌సెంటర్ వైద్యులు, అంగన్‌వాడీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లక్ష్మాపూర్‌లో దంత వైద్యశిబిరం



జక్రాన్‌పల్లి: మండలంలోని లక్ష్మాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో శనివారం శీనునాయక్ దంత వైద్యశాల ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యుడు శీనునాయక్ విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి, ఉచితంగా బ్రష్‌లు, టూత్‌పేస్టులను అందజేశారు. సర్పంచ్ కైలాస్‌నాయక్, హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెయిన్‌బో పాఠశాలలో..



నిజామాబాద్ రూరల్: మండలంలోని పాంగ్రా శివారులోగల రెయిన్‌బో పాఠశాలలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యంపై జాగ్రత్తలు, సూచనలు అందించారు. కరస్పాండెంట్ శ్రీధర్, ప్రిన్సిపాల్ కీర్తి పాల్గొన్నారు.

కమీషన్ ఇస్తే చాలు..

సిబ్బంది విధులకు రాకున్నా వచ్చినట్లు హాజరు

- కార్పొరేషన్ శానిటేషన్ విభాగంలో అధికారుల ఇష్టారాజ్యం

నగరంలోని అర్సపల్లి పరిధిలో విధులు నిర్వహించే రాజన్న(పేరుమార్చాం) కార్మికుడు విధులకు రాడు. ప్రతి నెల ఆ జోన్‌కు సంబంధించి అధికారికి కమీషన్ ఇవ్వడంతో వచ్చినట్లు హాజరు వేస్తారు. తను దర్జాగా బయట తిరుగుతున్నాడు. ఈ విషయం కార్మికులందరికి తెలిసినా నేను కమీషన్ ఇస్తున్న మీకేంటీ అన్నట్లు వ్యవహరించడం విడ్డూరం. ఒక్క అర్సపల్లిలోనే కాదు పెద్దబజార్, కంఠేశ్వర్ ఇలా అన్ని జోన్‌లల్లో ఇదే పరిస్థితి నెలకొంది.



నిజామాబాద్‌నాగారం: నగర కార్పొరేషన్‌లోని శానిటేషన్ విభాగంలో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. సిబ్బంది కమీషన్ ఇస్తే చాలు విధులకు రాకున్నా, వచ్చినట్లు హాజరు వేస్తున్నారు. ఈక్రమంలో ఆయా జోన్‌లలో కార్మికులు దుమ్మాలు కొట్టడం అలవాటుగా మారిపోయింది. దీంతో ఉన్న వారిపైనే పనిభారం పెరగడంతో తీవ్ర ఇబ్బందులు పడుతూ విధులు నిర్వహించాల్సివస్తోంది.

ఇదీ పరిస్థితి..

నిజామాబాద్ నగర పాలక సంస్థలో 6 జోన్ కార్యాలయాలున్నాయి. ఇందులో నాందేవాడ, గోల్‌హనుమాన్, పెద్దబజార్, రాజీవ్‌గాంధీ ఆడిటోరియం, కంఠేశ్వర్, అర్సపల్లిలలో జోన్ కార్యాలయాలున్నాయి. ఒక్కో జోన్ పరిధిలో సుమారు 230కిపైగా అంటే ఆరు జోన్‌లకు కలిపి 1200వరకు కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. ఇందులోనే ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు, రెగ్యులర్ కార్మికులున్నారు. ప్రతి జోన్‌లో 20కి పైగా కార్మికులు ప్రతి నిత్యం వివిధ కారణాలతో విధులకు గైర్హాజరు అవుతున్నారు. మరుసటి కార్మికులకు హాజరు వేయాలంటే కచ్చితంగా లెక్కలు వేసి కమీషన్ ఇంత అని ఇస్తే చాలు విధులకు వచ్చినట్లు అటెండెన్సు వేస్తున్నారు. ఆయా జోన్‌లల్లో పని చేసే అధికారులు ప్రతినిత్యం ఇదే విధానాన్ని కొనసాగిస్తున్నారు. దీంతో కూర్చున్న వద్దే కమీషన్ రూపంలో అదనపు ఆదాయం రావడంతో అందిన కాడికి దండుకొని మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్నారు. కార్మికులకు జీతాలు రాగానే ప్రతి నెల వేలల్లో అధికారులు ముడుపులు అందుకొని అటెండెన్సు వేస్తున్నారు. ఇది గత కొన్ని సంవత్సరాలు ముడుపువ్వులు ఆరుకాలయలుగా నడుస్తుంది.

పర్యవేక్షణ గాలికి..

గతంలో ఇన్‌చార్జి కమిషనర్ చిత్రామిశ్రా పక్కాగా శానిటేషన్‌పై దృష్టి పెట్టడంతో అంతా గప్‌చుప్‌గా నిబద్ధతతో విధులు నిర్వహించారు. ఆయా జోన్‌లకు సంబంధించిన అధికారులను ఉరుకులు, పరుగులు పెట్టించారు. పూర్తిస్థాయి కమిషనర్ ఎన్నికల హడావిడిలో ఉండడంతో మళ్లీ కథ మొదటికి వచ్చిందని మున్సిపల్‌శాఖలో ఉద్యోగులు, కార్మికులు చర్చించుకుంటున్నారు. కమిషనర్ మంద మకరందు దృష్టిపెడితే మళ్లీ గాడిలో పడుతుందని ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. ఈ విషయమై ఇన్‌చార్జి ఎంహెచ్‌వో సాజిద్‌అలీకి ఫోన్ చేయగా లిఫ్ట్ చేయలేదు.

డీజిల్ వాడకంపై నివేదిక ఇవ్వండి

సాక్షి ఎఫెక్ట్..

నిజామాబాద్‌నాగారం: నగర కార్పొరేషన్ పరిధిలోని శానిటేషన్ విభాగంలో ఇష్టారాజ్యంగా డీజిల్ వాడకంపై మున్సిపల్ కమిషనర్ మంద మకరందు ఆగ్రహం వ్యక్తం చేశారు. శానిటేషన్ విభాగంలో డీజిల్ వాడకంపై శనివారం సాక్షి జిల్లా టాబ్లాయిడ్ 'డీజిల్ తాగేస్తున్నారు' అనే కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి కమిషనర్ స్పందించి శానిటేషన్ ఈ ఘటనపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఇన్‌చార్జి ఎంహెచ్‌వో సాజిద్‌అలీకి ఆదేశాలు జారీ చేశారు. శానిటేషన్ పరిధిలో ఎన్ని వాహనాలు ఉన్నాయో, ఒక్కో వాహనంలో ఎంత మేరకు ప్రతి నిత్యం డీజిల్ వినియోగిస్తున్నారో, ఖర్చు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నివేదిక ఇవ్వాలన్నారు. గత ఏడాదిగా డీజిల్ వాడకంపై పూర్తి సమాచారాన్ని ఆధారాలతో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపాలి





వార్షికోత్సవంలో మాట్లాడుతున్న జిల్లా జడ్జి కుంచాల సునీత.. విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన

నిజామాబాద్‌అర్బన్: విద్యార్థులు తమ లక్ష్యాన్ని సాధించాలంటే చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా ప్రధాన జడ్జి కుంచాల సునీత పేర్కొన్నారు. నగరంలోని నలంద హైస్కూల్ 43వ వార్షికోత్సవం శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆమెతోపాటు సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి హాజరై, జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం జిల్లా జడ్జి కుంచాల సునీత మాట్లాడుతూ.. తల్లిదండ్రులు పిల్లలతో ఎక్కువ సమయాన్ని గడపాలని వారితో మంచి, చెడుల గూర్చి తెలియజేయాలన్నారు. పిల్లలకు లైసెన్స్ లేకుండా వాహనాలను నడపనివ్వొద్దన్నారు. ఆడపిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పిల్లలకు ఈ మధ్య జరుగుతున్న సంఘటనల గూర్చి అవగాహన కల్పించారు. సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి మాట్లాడుతూ.. లక్ష్యాన్ని సాధించాలంటే చదువుపై శ్రద్ధ పెట్టాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల అందరిని అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షుడు అల్లూరి మురళీకృష్ణ, గౌరవాధ్యక్షుడు నంగునూరి ప్రకాశం, కార్యదర్శి ఇంగు శ్రీనివాస్, ఇంగునేహా, హెచ్ఎం పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు పథకాలు అందించడమే లక్ష్యం





మోపాల్‌లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న అధికారులు.. బర్ధిపూర్‌లో..

మోపాల్(నిజామాబాద్‌రూరల్): దేశంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఎంపీడీవో లింగం నాయక్ తెలిపారు. మండల కేంద్రంలోని మోపాల్‌లో శనివారం వికసిత్ భారత సంకల్ప యాత్రను ఆయన ప్రారంభించారు. మోపాల్‌తోపాటు తాడెంలో గ్రామపంచాయతీల వద్ద కేంద్ర పథకాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలతో కూడిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ.. ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్ వాహనం ద్వారా ఆయుష్మాన్ భారత్, జన్ ఆరోగ్య యోజన, పోషణ్ అభియాన్, ఉజ్వల, పీఎం ఆవాస్ యోజన, తదితర పథకాల ద్వారా అర్హులైన వారు లబ్ధి పొందాలని తెలిపారు. అర్హత ఉన్న ఏ ఒక్కరూ లబ్ధి పొందకుండా మిగిలిపోవద్దనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. నవభారత నిర్మాణంలో వికసిత్ భారత సంకల్ప యాత్ర ఔన్నత్యంపై ప్రజలకు అధికారులు వివరించారు. సర్పంచ్ క్యాతం రవి, ఉప సర్పంచ్, బీజేపీ మండల అధ్యక్షుడు ద్యాప రవి, ఎంపీవో ఇక్బాల్, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి మండలంలో..

డిచ్‌పల్లి: మండలంలోని బర్ధిపూర్ గ్రామంలో శనివారం 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర' కార్యక్రమాన్ని ఎంపీడీవో టీవీఎస్ గోపిబాబు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేద కుటుంబం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు, సంకల్ప యాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ప్రధాని మోదీ ప్రసంగాన్ని గ్రామస్తులు వీక్షించారు. సర్పంచ్ నీరడి సుజన, ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్, ఏవో రాంబాబు, ఇందల్వాయి పీహెచ్‌సీ వైద్యాధికారి సంతోష్ పాల్గొన్నారు.

24 నుంచి 'రోటరీ రైలా'



నిజామాబాద్ సిటీ: జిల్లాలో ఈ నెలా 24 నుంచి 26 వరకు రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో రైలా(రోటరీ యూత్ లీడర్ షిప్ అవార్డులు–2023) కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణ తెలిపారు. నగరంలోని రోటరీ కార్యాలయంలో శనివారం ఆయన కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించి, మాట్లాడారు. రైలా కార్యక్రమాలను స్థానిక ఎస్ఎస్ఆర్ డిస్కవరీ అకాడమీ మాధవనగర్‌లో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. రైలా 8, 9, 10వ తరగతుల విద్యార్థుల కోసం రూపొందించిన కార్యక్రమమన్నారు. ఇవే కాకుండా సాహస క్రీడలు సహా పలు అంశాలను రైలాలో పొందుపరిచామన్నారు. కార్యక్రమంలో పాల్గొనదలచిన విద్యార్థులు డిసెంబర్ 21లోపు రూ. 2వేలు చెల్లించి తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. రైలాలో పాల్గొనే వారికి మూడు రోజుల వసతి, భోజనంతో ఏర్పాటు చేస్తామన్నారు. వివరాలకు 9392429516, 9849325822ను సంప్రదించాలన్నారు. క్లబ్ ప్రతినిధులు రైలా చైర్మన్ జితేంద్ర మలాని, కన్వీనర్లు డాక్టర్ మారయ్య గౌడ్, బీరెల్లి విజయరావ్, ఆకుల అశోక్, బాబు రావ్, జుగల్ సోనీ, క్లబ్ ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమారి, జ్ఞాన ప్రకాష్, అసిస్టెంట్ గవర్నర్ శ్రీనివాసరావు, క్లబ్ కోశాధికారి ఇందూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడతా



నాయకులతో మాట్లాడుతున్న దినేష్ కులాచారి

సిరికొండ: అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినా తాను ప్రజల వెంటే ఉండి ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతానని బీజేపీ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దినేష్ కులాచారి తెలిపారు. మండల కేంద్రంతో పాటు గడ్కోల్, హుస్సేన్‌నగర్, కొండూర్ గ్రామాల్లో శనివారం ఆయన పర్యటించారు. నాయకులతో వివిధ విషయాలపై ఆయన చర్చించారు. పార్టీ మండలాధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు రామస్వామి, రాజేశ్వర్, శ్రీనివాస్, లింబాద్రి, బాబురావు, గోపి, శ్రావణ్‌రెడ్డి, సంజీవ్, రంజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఎడ్ కళాశాలలపై చర్యలు తీసుకోండి



నిజామాబాద్‌అర్బన్: ఎన్‌సీటీయూ నిబంధనలు పాటించకుండా విద్యార్థుల నుంచి అధిక ఫీజులను వసూలు చేస్తున్న బీఎడ్ కళాశాలపై తెయూ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని, వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. నగరంలోని కోటగల్లి ఎన్ఆర్ భవన్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిబంధనలు పాటించని కళాశాలలపై చర్యలు తీసుకోకుంటే, ఆందోళనలు తీవ్రం చేస్తామని హెచ్చరించారు. నాయకులు మనోజ్, రవీందర్, ఆకాష్, మోహిత్, హన్మాండ్లు, గంగాధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-2 యానిమల్(తెలుగు)-12.00
యానిమల్ (హిందీ)-3.45, 10.30
పిండం(తెలుగు) 7.30

స్క్రీన్-3 పిండం(తెలుగు) 10.30, 4.30
పిండం(తెలుగు)-4.30
హాయ్ నాన్న- 1.30, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 యానిమల్(తెలుగు)-11.05, 6.20
హాయ్ నాన్న(తెలుగు)-3.05, 10.20

స్క్రీన్-2 యానిమల్(హిందీ)-10.00,6.00, 10.00
యానిమల్(తెలుగు)-2.00

స్క్రీన్-3 తికమకతండా (తెలుగు)-1.10
సామ్ బహదూర్ (ఇంగ్లీష్)- 3.40
ఎక్స్‌ట్రా ఆర్డినరీ మెన్(తెలుగు)-6.50
పిండం(తెలుగు)-10.10

స్క్రీన్-4 చే లాంగ్‌లైవ్(తెలుగు)-11.05
శాంతల(తెలుగు)-1.55
జోరుగా హుషారుగా (తెలుగు)- 4.20
కలశ (తెలుగు)-10.30

దేవి హాయ్ నాన్న(తెలుగు)

నటరాజ్ యానిమల్(హిందీ)

లలితామహల్ యానిమల్(తెలుగు)

విజయ్ ఎక్స్‌ట్రా ఆర్డినరీ మెన్(తెలుగు)

ఆధ్యాత్మికం

వైభవంగా అయ్యప్ప ఆరట్టు



సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామంలో శనివారం అయ్యప్ప స్వామి ఆరట్టును స్వాములు వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన రథంలో స్వామివారి ఉత్సవమూర్తులను ఉంచి గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. సుహాసినులు మంగళహారతులతో స్వాగతం పలికారు. అయ్యప్ప స్వాములు పాటలు పాడుతూ రంగులు చల్లుకుంటు నృత్యాలు చేశారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ



నిజామాబాద్ సిటీ: నగరంలోని న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీలో శనివారం రాత్రి అయ్యప్ప మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. కాలనీకి చెందిన శేషుగారి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో గురుస్వామి నరేష్‌శర్మ పడిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో గురు స్వాములు కొయ్యాడ శంకర్, దాబా నరసయ్య, రమేష్, అయ్యప్ప భక్తులు స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

20 నుంచి దత్త జయంతి ఉత్సవాలు

నిజామాబాద్ సిటీ: రూరల్ మండలంలోని మల్లారం దత్త మందిరంలో బ్రహ్మశ్రీ సాంబయ్య శాస్త్రీ ఆధ్వర్యంలో ఈ నెల 20 నుంచి 27 వరకు శ్రీ దత్త జయంతి ఉత్సవాలు, సహస్ర కలషారాధన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. 26న దత్త జయంతి నాడు సహస్ర 11వేల పుష్పార్చన, పల్లకీ సేవ, దత్త జన్మ వృత్తాంత ప్రవచనము, డోలారోహణము(స్వామివారికి నామకరణం) కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

నేటి నుంచి ధనుర్మాసం ప్రారంభం

జిల్లాలో నేటి నుంచి ధనుర్మాసం ప్రారంభం కానుంది. విష్ణుమూర్తికి అత్యంత ప్రీతికరమైన ధనుర్మాసం సందర్భంగా జిల్లాలోని శ్రీ వైష్ణవ ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. డిసెంబర్ 17 నుంచి జనవరి 14 వరకు ధనుర్మాసం కొనసాగనుంది. ధనుర్మాసంలో గోదాదేవి విష్ణుమూర్తిపై రచించిన మహా మహిమాన్వితమైన తిరుప్పావై 30 పాశురాలు రోజుకొకటి చొప్పున 30 రోజులపాటు ఆలయాలలో అర్చకులు పఠించనున్నారు.

నేటి నుంచి సుబ్రహ్మణ్య స్వామి ఆలయ వార్షికోత్సవాలు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగరశివారులోని బోర్గాం(పి) 5వ డివిజన్‌లోగల శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయ 8వ వార్షికోత్సవం నేడు, రేపు (ఆది, సోమవారం) నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. నేడు అఖండ దీపారాధన గణపతి పూజ, ధ్వజారోహనం, సర్వదేవత హోమం, సాయంత్రం కుంకుమార్చన ఉంటుందని పేర్కొన్నారు. సోమవారం నూతన పట్టువస్త్రాల ఊరేగింపు, గంగాజలంతో మహా కుంభాభిషేకం, పంచామృతాభిషేకం, విశేష అలంకరణ, స్వామివార్ల కల్యాణోత్సవం, అన్నప్రసాద వితరణ ఉంటుందన్నారు.

ఇన్‌చార్జి హెచ్‌ఎంకు పదోన్నతి

నిజామాబాద్‌అర్బన్: ఖలీల్‌వాడి తెలుగు మీడియం హైస్కూల్ ఇన్‌చార్జి హెచ్ఎం శ్రీనివాస్‌గౌడ్ పీజీ హెచ్ఎంగా బోధన్ ఆజంగంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ప్రమోషన్ పొందాడు. దీంతో శనివారం పాఠశాలలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి ఆయనను పాఠశాల సిబ్బంది, విద్యార్థులు సన్మానించారు. హెచ్ఎంలు గంగయ్య, రామచందర్ గైక్వాడ్, ఉపాధ్యాయులు మురళి లచ్చిరాం మల్లయ్య వర్మ, పీడీ శ్రీనివాస్, గంగాధర్, నరేష్, శ్రీనివాస్, మంజుల, సౌకత్ హుస్సేన్ పాల్గొన్నారు.

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	14	24	గాజరుగడ్డ	40	60
బెండకాయ	50	80	పచ్చిమిర్చి	40	60
జీరకాయ	60	80	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	16	35
బీర్నీసుకాయ	50	80	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	50	గోబిపువ్వు	15	30
వంకాయ	20	40	బీట్‌రూట్	30	60
పాలకూర	40	60	కరివేపాకు	60	80
మెంతికూర	40	60	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	60	80
పుదీనా	50	80	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,750	వెండి (కిలో)	76,800
22 క్యారెట్స్	57,870		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	750

డాక్యుమెంట్ పోయినది

తినేటి అనిల్ కుమార్, తండ్రి: తినేటి రాజన్న, ఇం.నెం.3-34, సుద్దులం, మం॥ డిచ్‌పల్లి, జిల్లా: నిజామాబాద్. నేను సుద్దులం నుండి డిచ్‌పల్లి వెళ్తుండగా మానిక్‌బండార్ లోని 662 సర్వే నెం.॥ (ప్లాట్‌నెం.29) కు సంబంధించిన 4483/2008 (సి.ఎస్.నెం.4623/2008)నెం. గల సేల్ డీడ్ డాక్యుమెంట్ పోయినది. దొరికినవారు సంప్రదించండి: 9490006315

సంక్షిప్తం

క్రీడాకారులకు అభినందన



డిచ్‌పల్లి: జిల్లాలో ఇటీవల జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) 67వ అండర్– 17 జిల్లా స్థాయి నెట్‌బాల్ బాల, బాలికల పోటీల్లో సుద్దులం జెడ్పీహెచ్ఎస్ బాలికలు ప్రథమ స్థానం, బాలురు ద్వితీయ స్థానం సాధించారు. ఈసందర్భంగా శనివారం పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో హెచ్ఎం బి.గంగారాం క్రీడాకారులను అభినందించారు. సర్పంచ్ వెంకటేష్, ఉప సర్పంచ్ రాంరెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ భూమేశ్వర్, వీడీసీ సభ్యులు మహిపాల్, సాయిప్రసాద్, సాయన్న, గంగారెడ్డి, ఉపాధ్యాయులు రాజేశ్వర్, ప్రదీప్, తిరుపతిరావు, భారతి, శ్రీదేవీ, సాయన్న, రమేష్ ఉన్నారు.

పరీక్షలంటే భయాన్ని వీడాలి

మోపాల్: విద్యార్థులు పరీక్షలంటే భయాన్ని వీడాలని మోపాల్ జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం వెంకటేశ్వర్లు సూచించారు. మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో శనివారం పదోతరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు పాఠ్యాంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పరీక్షలకు హాజరుకావాలన్నారు. పాఠ్యాంశాల్లో ఏమైనా సందేహాలుంటే ఉపాధ్యాయులకు వివరించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఉపసర్పంచ్ ద్యాప రవి పాల్గొన్నారు.

ఎల్లన్నకు ఘన నివాళి

ఖలీల్‌వాడి/సిరికొండ: జిల్లాకేంద్రంలోని ఎన్ఆర్ భవన్‌లో శనివారం ఉద్యమ నాయకుడు పిట్ల ఎల్లన్నకు ఏఐకేఎంఎస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సంఘ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ.. ఎల్లన్న వ్యవసాయ కూలీల పక్షాన పోరాటాలు చేశారన్నారు. అలాగే సిరికొండ మండలకేంద్రంతోపాటు గడ్కోల్ గ్రామంలో సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ఎల్లన్న చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళ్లు అర్పించారు. జిల్లా మురళి, శివకుమార్, బండమీద నర్సయ్య, వనమల సత్యం,రమేష్, జన్నారపు రాజేశ్వర్, రాజు,శంకర్, దేవరాం, రామకృష్ణ, రమేష్, సాయారెడ్డి, బాల్‌రెడ్డి, బాబన్న, పుష్పలత, మార్క్స్, భూమేష్, గులాంహుస్సేన్, నర్సాగౌడ్ పాల్గొన్నారు.

'దాడి సరికాదు'

నిజామాబాద్‌నాగారం: శాస్త్రసాంకేతిక రంగంలో అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత సమాజంలో మూఢనమ్మకాలతో ఓ వ్యక్తిపై దాడి చేయడం అమానుషమని తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షులు ప్రేమ్‌లాల్ పేర్కొన్నారు. మాక్లూర్ మండలంలో ఓ తండాలో జరిగిన ఘటనపై విచారం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను కోరారు. వేదిక ప్రతినిధులు లక్ష్మణ్, అనిత తదితరులున్నారు.

విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన

సిరికొండ: మండల కేంద్రంలోని కిడ్స్‌పార్క్ పాఠశాల విద్యార్థులు శనివారం రావుట్ల గ్రామ శివారులో గల రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్దకు క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లారు. ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. పాఠశాల కరస్పాండెంట్ జాకీర్ హుస్సేన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.